జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం | 15 | ఆగస్టు | 2025 | పేజీలు: 10

## లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### వర్షాభావ ప్రాంతాలపై ఆరా తీసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, ఆగస్టు 14,(ప్రజా జ్యోతి)లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జలపల్లి మున్సిపాలిటీ కమిషనర్లకు స్వయంగా ఫోన్ చేసి, ఆయా ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులపై ఆరా తీసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే ..మిగతా 2లో



# జిల్లాలో వర్ష బీభత్సం

- పొంగి పొర్లిన వాగులు రాకపోకలకు అంతరాయం
- ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు గండి పడిన చెరువులు
- కాగ్న మూసి పరివాహక ప్రాంతాలలో పంటలకు నష్టం
- దెబ్బతిన్న పత్తి, పసుపు మొక్కజొన్న పంటలు



వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 14(ప్రజా జ్యోతి): అల్ప పీడన ప్రభావంతో జిల్లాలో కురిసిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. బుధవారం సాయంత్రం నుండి కురిసిన భారీ వర్షాలతో వాగులు పొంగి పొర్లడంతో రాకపోకలకు ఇబ్బందులు కలగడంతో పాటు పరివాహక ప్రాంతంలో పంటలు నీట మునిగి రైతులకు తీవ్ర నష్టం ..మిగతా 2లో

# నిండుకుండల్లా..



### కోట్ పల్లి ప్రాజెక్ట్ కు వరద ప్రవాహం
### ఉధృత్వంగా ప్రవహిస్తున్న కోట్ పల్లి అలుగు
### ధారూర్-నాగసముందర్ గ్రామాల మధ్య రాకపోకలు బంద్

ధారూర్ ఆగస్ట్ 14(ప్రజా జ్యోతి ) కోట్ పల్లి ప్రాజెక్ట్ కు వరద నీటి ఉధృతి పెరిగింది.ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో కోట్ పల్లి ప్రాజెక్ట్ కు వరద ప్రవాహం అధికమైంది.కోట్ పల్లి ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో నిండి అడుగు ద్వారా దిగువ ప్రాంతాలకు అడుగు ద్వారా దిగువ ప్రాంతాలకు వరద నీరు చేరుతుంది.కోట్ పల్లి ప్రాజెక్ట్ పూర్తి స్ధాయి నీటి మట్టం 24 అడుగులు కాగా,ప్రస్తుత నీటిమట్టం 24 అడుగులకు చేరింది.ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు వస్తుండటంతో వరద నీరు ప్రాజెక్టు నుండి అలుగు ద్వారా వెళ్తుంది. కాగ్నాకు వరద నీరు, కాగ్నా నదిలోకి వరద నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. కోట్ పల్లి ..మిగతా 2లో

### స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు నేటి తరానికి
# స్ఫూర్తిగా నిలవాలి

- సినీ రచయిత, రాజ్యసభ సభ్యులు వి.విజయేంద్ర ప్రసాద్
- యువత భాగస్వామ్యంతోనే వికసిత్ భారత్
- ఆవిష్కరణల భారత్‌గా అవతరించినప్పుడే ప్రపంచంతో పోటీ
- హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ బి.జగదీశ్వర్ రావు పిలుపు
- సీబీసీ తెలుగు స్వాతంత్ర్య సమరయోధులపై సాలార్‌జంగ్ మ్యూజియంలో ఫోటో ప్రదర్శన ఆరంభం



శేరిలింగంపల్లి,ఆగస్టు14 (ప్రజాజ్యోతి): కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ఆధ్వర్యంలో తెలుగు స్వాతంత్ర్య సమర యోధులపై సాలార్ జంగ్ ..మిగతా 2లో

## లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి...

సబితా ఇంద్రారెడ్డి అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా వృద్ధులు, పసిపిల్లలు అవసరం లేనప్పుడు ఇంటి బయటకు రాకూడదని సూచించారు. విద్యుత్ స్తంభాలు, పాడుబడ్డ ఎలక్ట్రిక్ వైర్లకు దూరంగా ఉండాలని, పాడు పడ్డ ఇళ్లలో నివసించరాదని, మ్యాన్‌హోల్ మూతలు తీయరాదని ప్రజలకు పిలుపునిచ్చారు.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలవాలి

మొదటి పేజీ తరువాయి...

మ్యూజియం సెంట్రల్ హాల్ లో ఏర్పాటుచేసిన 5 రోజుల ఛాయాచిత్ర ప్రదర్శనను గురువారం ప్రముఖ సినీ రచయిత, రాజ్యసభ సభ్యులు వి.విజయేంద్ర ప్రసాద్, హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ బి.జగదీశ్వర్‌రావు పత్రికా సమాచార కార్యాలయం,సీబీసీ అదనపు డైరెక్టర్ జనరల్ శృతిపాటిల్‌తో కలిసి ప్రారంభించారు.ఈ ప్రదర్శనలో 1857 సిపాయిల తిరుగుబాటు కాలం నాటి సమర యోధులతోపాటు కొమరం భీం, కాళోజీ నారాయణరావు,సంగం లక్ష్మీబాయమ్మ, ముఖ్దుం మొహినుద్దీన్, దాశరథి తదితర 40 మంది స్వాతంత్ర్య సమరయోధుల వివరాలతోపాటు జాతీయ పతాకం రూపొందిన తీరుపై వివరాలతో కూడిన చిత్రాలు ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వి.విజయేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ నాటితరం చేసిన అమూల్యమైన త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. జాతీయపతాకం అంటే దేశ ప్రజలందరి భావోద్వేగం అన్నారు.ఇలాంటి ప్రదర్శనలు యువతకు మరింత చేరువ చేయాలని ఉపకులపతి ప్రొఫెసర్ జగదీశ్వర్‌రావు కోరారు. ఐదురోజుల ఛాయచిత్ర ప్రదర్శనను యువత సందర్శించాలని కోరారు.ఛాయాచిత్ర ప్రదర్శన ఆరంభం అనంతరం పత్రికా సమాచార కార్యాలయం,సీబీసీ అదనపు సంచాలకులు శృతిపాటిల్ అధ్యక్షతన జరిగిన సదస్సులో ఉపకులపతి ప్రొఫెసర్ జగదీశ్వర్‌రావు మాట్లాడుతూ నూతన తరం దేశ ఆర్థిక వ్యవస్థ, ఆవిష్కరణలలో క్రియాశీల భాగస్వామ్యంతోనే నిజమైన వికసిత్ భారత్ సాధ్యం అవుతుందని హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ బి.జగదీశ్వర్‌రావు పేర్కొన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అగ్రభాగాన నిలవాలంటే నూతన ఆవిష్కరణలు మరింత అవసరమని, నేటి యువత ఆ వైపుగా దృష్టి పెట్టాలని కోరారు.బ్రిటీష్ రాకపూర్వం భారతదేశం వాటా ప్రపంచ స్థూల ఉత్పత్తి(జీడీపీ)లో 16శాతంపైగా ఉంటే, ఆ తర్వాత బ్రిటీష్ వారి దోపిడీ కాలంలో ఒక్కశాతం కంటే తక్కువకు పడిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. స్వాతంత్ర్యం అనంతరం సంప్రదాయ ప్రజాస్వామ్య విలువలతో కూడిన పాలనలో ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెంది,ఇతర దేశాలకు ఆహార ఎగుమతులు చేస్తున్నప్పటికీ నిజమైన అభివృద్ధి ఇంకా సాధించలేకపోయామని చెప్పారు.ప్రపంచ జనాభాలో ప్రస్తుత దేశ జనాభా వాటా 17శాతం ఉంటే జీడీపీలో వాటా 4శాతం మాత్రమే ఉందన్నారు. నేటి యువత భాగస్వామ్యంతో ఆవిష్కరణలలో కూడా మనదేశ వాటా 20శాతం పెరగడం తోపాటు సాంకేతికత మరింత అభివృద్ధి సాధించి ప్రజలకు చేరువైనప్పుడే నిజమైన వికసిత్ భారత్ సాకారం అవుతుందని ఆయన ఉద్ఘాటించారు.ఈ సందర్భంగా సీబీసీ హైదరాబాద్‌లోని వివిధ డిగ్రీ, పీజీ కళాశాలల విద్యార్థులకు ఆపరేషన్ సిందూర్ – ఆత్మనిర్భర్ భారత్ అనే అంశం మీద వ్యాసరచన, కవిత్వం పోటీలు నిర్వహించింది. ఈ పోటీలలో విజేతలకు ఉపకులపతి ప్రొఫెసర్ జగదీశ్వర్‌రావు, రాజ్యసభ సభ్యులు వి.విజయేంద్ ప్రసాద్ బహుమతులు, సర్టిఫికెట్ లు అందజేశారు.ఈ సంద ర్భంగా కళాకారులు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సదస్సులో ప్రభుత్వ సిటీ డిగ్రీ కళాశాల, వివేక వర్ధిని డిగ్రీ కళాశాల విద్యార్థులు స్వాతంత్ర్య పోరాట యోధులపై కవితలు వినిపించ గా వారిని వి.విజయేంద్ర ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సాలార్‌జంగ్ మ్యూజియం క్యూరేటర్ ఘన్‌శ్యామ్ కుసుమ్, సిబ్బంది రమణి,పీఐబీ ఉపసంచాలకులు డాక్టర్ మానస్ కృష్ణకాంత్,సీబీసీ ఉపసంచాలకులు కరీనా బి.తెంగమామ్, సహాయ సంచాలకులు జి.కోటేశ్వర్‌రావు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లాలో వర్ష బీభత్సం

మొదటి పేజీ తరువాయి...

కలిగింది. భారీ వర్షంతో జిల్లాలోని కోటపల్లి ప్రాజెక్టు అలుగు పోరాటంతో నాగసముందర్ దాని పరిసర గ్రామాలకు వికారాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చే రోడ్డుపై వాగు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లాలోని సర్పన్ పల్లి, లక్నాపూర్ ప్రాజెక్టులు పొంగిపొర్లడంతో దోర్నాల వాగు ఉధృతంగా ప్రవహించి వాగు పరివాహ ప్రాంతంలో పంటలు నీట మునిగాయి. మోమిన్ కలాన్, అంతారం గ్రామాలలో పసుపు, పత్తి పంట కొట్టుకుపోయింది. ధారూర్ మండల







పరిధిలోని గురుదొట్ల చెరువుకు గండిపడి పంటలు నీట మునిగాయి. గురుదొట్ల, హంపల్లి గ్రామాల లోకి నీళ్లు రావడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. బషీరాబాద్ జీవన్గి నది పొంగిపొర్లడంతో ఆ గ్రామంలో ఇండ్లలోకి నీళ్లు చేరాయి. బొంరాశిపేట చెరువు వాగు ఉధృతంగా ప్రవహించడంతో పంటలు నీట మునిగాయి. వికారాబాద్ నుంచి ప్రవహించే మూసి ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడి పంటలు నీట మునిగాయి. జిల్లాలో పత్తి పసుపు మొక్కజొన్న పంటలు వందల ఎకరాలలో నీట మునిగి తీవ్ర నష్టం జరిగింది. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఇతర అధికారులతో కలిసి జిల్లాలోని ప్రాజెక్టులను, వాగులను పరిశీలించి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.

## నిండుకుండల్లా..

మొదటి పేజీ తరువాయి...

ప్రాజెక్టుపై నుంచి వరద నీరు ప్రవహిస్తోంది.వరద ప్రవాహం పెరగడంతో..బ్రిడ్జిపై వాహనాల రాకపోకలను నిలిపివేశారు.నాగ సముందర్ నుంచి ధారూర్ వికారాబాద్ వెళ్లే వాహనదారులను దారి మళ్లించారు.వికారాబాద్ వేళలంటే పెద్దేముల్ మండలం మారేపల్లి జోనగాం మాంబాపూర్ మంచేన్ పల్లి మీదుగా ఆధానంగా 20కిలోమీటర్లు ప్రయాణంభారం పడుతుందని వాహన దారులు అంటున్నారు.ఇక నైనా ప్రజాప్రతినిధులు చొరువా తీసుకోని కోట్ పల్లి అలుగు ప్రాంతంలో హై లెవల్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలనీ కోట్ పల్లి ప్రాజెక్ట్ కు వరద నీరు ఉధృత్తంగా ప్రవహిస్తుండడంతో ధారూర్ నాగసముందర్ గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో వాహనాదారులు తీవ్ర ఇబ్బందిలకు గురయ్యారు.


**హై లెవల్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి.**
**మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సేల్ అధ్యక్షులు దేవేందర్ నాయక్,**

కోట్ పల్లి అలుగుపై హై లెవల్ బ్రిడ్జి ఏర్పాటు చేయకపోవడంతో బంట్వారం,మండలం కోట్ పల్లి,మండలం పెద్దేముల్,మండలం కర్ణాటక,ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని వర్షం పడ్డ ప్రతి రోజు అలుగు ప్రవహించడంతో రాకపోకలు కష్టంగా ఉందని వికారాబాద్ జిల్లా నుండే తెలంగాణ ముఖ్యమంత్రి తెలంగాణ స్పీకర్ ప్రతినిధ్యం వహిస్తున్నారు.కావున కోట్ పల్లి ప్రాజెక్ట్ అలుగుపై హై లెవల్ బ్రిడ్జి మంజూరు చేసి బ్రిడ్జి నిర్మాణంకు చర్యలు తీసుకోవాలని అయన అన్నారు.

### 5252వ జన్మాష్టమి సందర్భంగా

# 5252 నైవేద్యాలు

### ఘనంగా నిర్వహించబోతున్న ఇస్కాన్ తెల్లాపూర్



**తెల్లాపూర్, ఆగస్ట్14(ప్రజా జ్యోతి):** ఇస్కాన్ సీడీఈసీ, తెల్లాపూర్ వారు శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవాలను ఆగస్టు 16న తెల్లాపూర్‌లోని విస్తారమైన పీఎంజీ ఫార్మ్‌హౌస్‌లో ఘనంగా నిర్వహిస్తున్నారు. వేదికను బృందావనాన్ని తలపించేలా వివిధ లీలా స్థలులతో అలంకరిస్తారు. శ్రీకృష్ణుడి 5252వ అవతార దినోత్సవం సందర్భంగా 5252 నైవేద్యాలు సమర్పించబడతాయి. భక్తులు సాత్విక నైవేద్యాలు తయారు చేసి తీసుకువచ్చి సమర్పించవచ్చు. ప్రతిగా మహా ప్రసాదం అందజేయబడుతుంది.

మధ్యాహ్నం 2 గంటలకు పిల్లల పోటీలు పాట, నృత్యం, కలరింగ్, ఫ్యాన్సీ డ్రెస్, శ్లోక పఠనం ఎతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. సాయంత్రం 5:30కు సాంస్కృతిక ప్రదర్శనలు, రాత్రి 8 గంటలకు కథా–కీర్తన, రాత్రి 9 గంటలకు మహాభిషేకం జరుగుతుంది. రాత్రి 10 గంటలకు ప్రత్యేక దర్శనం, రాత్రి 12 గంటలకు అందరికీ మహా ప్రసాదం అందజేయబడుతుంది.

ప్రవేశం ఉచితం. వర్షం వల్ల అంతరాయం లేకుండా వాలెట్ పార్కింగ్, పలు టెంట్లు ఏర్పాటు చేస్తున్నారు. నమోదు మరియు వివరాల కోసం 7093116108 నంబరుకు ఫోన్ చేయండి, iskconcdec@gmail.com కు మెయిల్ చేయండి.

# భారీ వర్షాలు వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మోమిన్ పేట్ సిఐ జి వెంకట్.



మోమిన్ పేట్ ఆగస్టు 14 ప్రజా జ్యోతి భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని మో మిన్ పేట్ సి ఐ జి వెంకట్ అన్నారు ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల దృష్ట్యా మోమిన్ పెట్, మర్పల్లి, నవాబ్ పేట్ మండల ప్రజలకి సి ఐ వెంకట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ – మోమిన్ పేట్ సర్కిల్ తగు చూచనలు చేశారు . సాధ్యమైనం తవరకూ బయటకు వెళ్లకుండా ఉండటమే శ్రేయస్కరం అని ప్రయాణాలను వాయిదా వేసుకోవడం ఉత్తమం అని వరద ప్రవాహాన్ని దాటేందుకు ప్రయత్నించ రాదు అని వర్షం వస్తున్నప్పుడు చెట్ల కింద ఉండరాదు వర్షంలో తడవడం, చిన్నపిల్లలు వర్షంలో ఆడకుండా చూసుకోండి, విద్యుత్ స్తంభాలు, వైర్లు, మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలి, తడిసిన విద్యుత్ స్తంభాల సపోర్ట్ వైర్, విద్యుత్ ఉపకరణాలను తాకరాదు. ట్రాన్స్ఫార్మర్ల వద్ద శబ్దం వస్తే వెంటనే విద్యుత్ శాఖ వారికి తెలియజేయాలి. తెగిపడిన, వేలాడుతున్న, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదు విద్యుత్ మరమ్మతుల కోసం సంబంధిత సిబ్బందికి సమాచారం అందించాలి ట్రాన్స్ఫార్మర్ల వద్ద అనధికారికంగా ఫ్యూజులు మార్చడం, రిపేరు వంటివి చేయరాదు,విద్యుత్ శాఖ సిబ్బందిని సంప్రదించి వారి సేవలను పొందాలి , ఎటువంటి ఎమర్జెన్సీ ఉన్న 100 నెంబర్ ఫోన్ చేసి చెప్పగలరు మరియు సైబర్ నేరాల బారిన పడినట్లయితే 1930 ని సంప్రదించగలరు.

## కోట్ పల్లి అలుగును పరిశీలించిన అడిషనల్ కలెక్టర్,



ధారూర్ ఆగస్ట్ 14(ప్రజా జ్యోతి ) భారీ వర్షాలతో వరద ప్రవాహాలుబీభత్సం సృష్టిస్తున్న నేపథ్యంలో వికారాబాద్ అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్,ఆర్డీఓ వాసు చంద్రతో కలసి కోట్ పల్లి ప్రాజెక్ట్ వాగును పరిశీలించారు.వాగు సమీప గ్రామాల్లో పంట నష్టం, రాకపోకలకులు అంతరాయం ఏర్పడింది.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,చెరువులు,వాగుల వద్దకు వెళ్లకుండా చూడాలని లింగ్యా నాయక్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిప్యూటీ డిఈ భాస్కర్ గౌడ్,కోట్ పల్లి మండల అభివృద్ధి అధికారి డానియేలు,నాగ సముందర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్, అల్లాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేందర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం కోసం పని చేయక రాజకీయ కక్ష సాధింపు చేస్తున్న ప్రభుత్వం

### ప్రవీణ్ కుమార్ అక్రమ అరెస్ట్ ను ఖండించిన బిఆర్ఎస్ నాయకులు



పరిగి, ఆగష్టు 14 (ప్రజాజ్యోతి) : పోడు భూముల పట్టాల కోసం ఉద్యమిస్తున్న కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, దిందా రైతులకు మద్దతుగా నిలిచినందుకు బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని పరిగి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని తక్షణమే విడుదల చేయాలని పరిగి బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. పరిపాలన గాలికి వదిలేసి, ప్రజల సంక్షేమం కోసం పని చేయకుండా, రాజకీయ కక్ష సాధింపు చర్యలు చేపడుతుంది అని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో రాజకీయ వేదింపులు తప్ప ప్రజల సంక్షేమం కోసం పని చేసే ఆలోచన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వనికి లేదు అని తమ నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, మండల అధ్యక్షులు ఆర్ ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలీ, జాక్ రవి, బషీర్, తొండపల్లి కృష్ణ, రుకుంపల్లి కృష్ణ, నయీమ్, ప్రవీణ్, యాదయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## షేకంవాడుకను సందర్శించిన తహశీల్దార్, ఏఈ





బషీరాబాద్ ఆగస్టు 14 ప్రజా జ్యోతి ఎడతెరిపి లేకుండా రెండు మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అత్యవసరం ఉంటేనే ఇండ్ల నుండి బయటికి రావాలని బషీరాబాద్ తాసిల్దార్ సాహిద బేగం అన్నారు. గురువారం రోజు జీవన్గి టు బషీరాబాద్ మధ్యల ఉన్న షేకం వాడుక పైన ప్రవహిస్తున్నది వరద నీరును తహసిల్దార్, ఇరిగేషన్ ఏఈ సందర్శించడం జరిగింది, ఈ ప్రాంతంలో నిత్యం తిరిగే ప్రయాణికులు వరద నీరు తగ్గిన తర్వాత అత్యవసరం ఉంటే ప్రయాణించండని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్, మాజీ సర్పంచ్ జయమ్మ నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

# కోట్ పల్లి ప్రాజెక్ట్‌లో బోట్టింగ్ నిలిపివేత.

### వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యాటించిన కలెక్టర్,జిల్లా ఎస్పి





ధారూర్ ఆగస్ట్ 14(ప్రజా జ్యోతి ) జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్నందున నీటి ప్రాజెక్టులు ,వాగులు వత్తెనలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు.జిల్లాలో భారీగా కురుస్తున్న నేపథ్యంలో జిల్లా ఎస్పి నారా యణ రెడ్డితో కలిసి జిల్లాలో పర్యవేక్షించారు.ఈ సందర్భంగా నాగసముందర్ వద్ద కోట్ పల్లి ప్రాజెక్టును కలెక్టర్ పరిశీలించారు.జిల్లాలో మూడు రోజుల పాటు భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ప్రజలు అత్యవసరం అనుకుంటేనే బయటకు రావాలనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు.వరదలు వచ్చే ప్రాంతాల్లో ఎలాంటి నష్టాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అధికారులకు సూచించారు.కలెక్టర్ తో పాటు వికారాబాద్ ఆర్డిఓ వాసుచంద్ర,వికారాబాద్ డి ఎస్పి శ్రీనివాస్ రెడ్డి,ధారూర్ తహసీల్దార్ షాజిదా బేగం,మండల అభివృద్ధి అధికారి నర్సింలు,కోట్ పల్లి మండల అభివృద్ధి అధికారి డా నియేలు,డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్,ఇరిగేషన్ డిప్యూటీ డిఈ భాస్కర్ గౌడ్, ఎస్ఐ రాఘవేందర్,కోట్ పల్లి ఎస్ఐ శైలజ,నాగసముందర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్,అల్లాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేందర్,రెవెన్యూ,సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువ నాయకుడు అంబాదాస్ ఔదార్యం

### 135 మంది విద్యార్థిని విద్యార్థులకు స్కూలు షూస్ పంపిణీ



షాద్ నగర్,ఆగష్టు14(ప్రజాజ్యోతి ): ఫరూక్ నగర్ మండలంలోని మధురాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగలిగడ్డ తండాకు చెందిన యువనాయకుడు తన వంతు సహాయంగా 135 మంది విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ షూస్ అంద జేస్తూ ఔదార్యం చాటుకున్నాడు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులందరూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా స్కూల్ యూనిఫామ్ లు మరియు స్కూల్ షూస్ ధరించాలనే తపనతో ఈరోజు స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు షూస్ అందజేసినట్లు తెలిపారు. తను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని ప్రభుత్వ పాఠశాలలోని స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా అందజేయడం పట్ల చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఎదిగే విధంగా ప్రభుత్వ కార్యక్రమాలు ఉండాలని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అటు గ్రామస్తులు ఇటు ఉపాధ్యాయులు గ్రామ యువత ముందుకు రావాలని సూచించారు. బీద బిక్కి కాయ కష్టం చేసుకునే ఎందరో తల్లిదండ్రుల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని, అలాంటి వారికి సేవ చేసే అదృష్టం తనకు కలవడం తన భాగ్యం అని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ షూస్ అందజేయడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. తమ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు 135 మందికి స్కూల్ షూస్ అందజేయడం పట్ల యువ నాయకుడు అంబాదాసును ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు గ్రామ పెద్దలు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రంగయ్య గౌడ్ బుచ్చిరెడ్డి, జగన్, సతీష్, కుమార్, సిద్ధు, సంజీవ, రాజేందర్ ,శివ గౌడ్ , శ్రీకాంత్ గౌడ్, రాజేష్ కుమార్ గౌడ్ , ఎస్.రాజేందర్ మరియు స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా ప్రధాన కార్యకదర్శి గా పెంటయ్య గుప్తా నియామకం



పరిగి, ఆగష్టు 14 (ప్రజాజ్యోతి) : బీజేపీ జిల్లా ప్రధాన కార్యకదర్శి గా పెంటయ్య గుప్తా నియమితులయ్యారు. ఈ సందర్భంగా పెంటయ్య గుప్తా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డికి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి జిల్లా లోని రాష్ట్ర నాయకులకు, జిల్లా సీనియర్ నాయకులకు ధన్యవాదములు తెలియజేశారు. అదేవిధంగా నాకు ఈ భాధ్యత రావడానికి ప్రత్యేకంగా పరోక్షంగా సహకారం అందించిన ప్రతీ ఒక్కరికి పేరు పేరున హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నానని, ఈ భాధ్యతను సక్రమంగా నిర్వహించి కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ కార్యకర్తలు ప్రజల వద్దకు చేరవేసి జిల్లాలో బీజేపీని ఒక బలమైన శక్తిగా చేయడం కోసం కృషి చేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేవిదంగా కార్యకర్తలను సమాయాత్తం చేస్తూ జిల్లాలో బీజేపీ ని తిరుగులేని శక్తి గా చేయడంకోసం కృషచేస్తానని. పార్టీ నా పైన ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతానని అన్నారు.

## కారు ద్విచక్ర వాహనం ఢీకొని మహిళా మృతి



యాలాల్ ఆగష్టు 14 ప్రజా జ్యోతి

వికారాబాద్ జిల్లా యలల మండల పరిధిలోని కోకట్ గ్రామ సమీపంలో కారు ద్విచక్ర వాహనం ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తాండూరు నుండి కోకట్ వైపు కార్ వెళుతుండగా కోకట్నుండే తాండూరు వైపు ద్విచక్ర వాహనం రావడం జరిగింది దీంతో ఎదురెదురుగా వచ్చిన వాహనాలు ఢీకొనడంతో తీవ్ర గాయాల గురైన మహిళ అక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు చనిపోయిన మహిళ పెద్దేముల్ మండలం కందనెల్లి గ్రామానికి చెందిన పల్లె పద్మ 45 సంవత్సరాలు ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు దుక్క సాగరంలో మునిగారు

# నార్సింగి ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డులో తప్పిన పెను ప్రమాదం

### భారీ వర్షానికి ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్డుపై పడ్డ పక్కనే ఉన్న పెద్ద బండరాయి

### తప్పిన పెను ప్రమాదం, భారీగా నిలిచిపోయిన వాహనాలు





రాజేంద్రనగర్, ఆగష్టు 14 (ప్రజా జ్యోతి) ఒక్క సారిగా ఉన్నట్టుండి రోడ్డు పక్కన ఉన్న పెద్ద బండ రాయి ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్ పై పడటంతో వాహనదారులు తీవ్ర భయాందోళన గురయ్యారు. గురువారం గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు రంగారెడ్డి జిల్లా నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని అప్ప జంక్షన్ నుంచి నార్సింగి వెళ్లే ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్లో మంచిరేవుల వద్ద పక్కనే ఉన్న పెద్ద బండరాయి ఉన్నట్టుండి ఒక్కసారిగా ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్డుపై పడటంతో అటుగా వెళుతున్న వాహనదారులు తీవ్ర భయాం దోళన గురయ్యారు. దీనితో రాకరాపోకలకు తీవ్రంగా అంతరాయం ఏర్పడి వాహనాలు పెద్ద ఎత్తున నిలిచిపోయాయి. ఈ సర్వీస్ రోడ్లో రోజు వందల సంఖ్యలో వాహనాలు వెళుతూ వస్తూ ఉంటాయి అయితే ఈ బండరాయి పడే సమయంలో వాహనాలు రాకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పిందని, ఒకవేళ వాహనాల పైన బండరాయి పడితే ఎంతో పెద్ద ప్రమాదం జరిగి, ప్రాణ నష్టం జరిగేదన్నారు. అయితే ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో వాహనదారులు, ప్రజలు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన న్యూక్లబ్ సభ్యులు.





తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగష్టు 14 (ప్రజా జ్యోతి) న్యూ క్లబ్ కు ఎన్నికైన నూతనంగా అధ్యక్షులు,కమిటీ సభ్యులు గురువారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ను పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువాతో సన్మానించారు.నూతన అధ్యక్ష,ఉపా ధ్యక్షులు ప్రతాప్ రెడ్డి,ఎ ప్రశాంత్ పాలకవర్గ సభ్యులు తరుణ్,ప్రియాంక ,రాజశేఖర్,విజయ్ మోహన్ సాయికిరణ్,సుజయ్ కుమార్,భాస్కర్ లకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపి క్లబ్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు.అదేవిధంగా న్యూ బోయినపల్లిలో క్రౌన్ బంకెట్ హాల్ ప్రారంభోత్సవా నికి ఎమ్మెల్యే,కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.ప్రారంభోత్సవ సందర్భంగా హాల్ బుకింగ్ ఫీ లో 50శాతం డిస్కౌం ట్ ఇస్తున్నట్లు నిర్వాహకులు రవి కుమార్, విజయ్ ,సాయి,కిషోర్,కిరణ్,అమర్ లు తెలిపారు .అనంతరం కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ ప్యారసాని గౌరీశంకర్ సతీమణి కమలాదేవి స్వర్గస్తులైన విషయం తెలుసుకొని ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు

# దళిత నాయకుడు ఎన్ఎస్ రాజుపై దాడి

### దళిత సంఘాల ఆగ్రహం, కఠిన చర్యలు కోరుతూ హెచ్చరిక



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 14(ప్రజా జ్యోతి)** దళిత నాయకుడు ఎన్ఎస్ రాజు పై దాడిని దళిత సంఘాలు ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాం దళితుల జోలికి వస్తే ఖబర్దార్ దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బుధాల అమర్ బాబు హెచ్చరిక సూరారం అంబేద్కర్ భవనం వద్ద నివసిస్తున్న దళిత నాయకుడు ఎన్ఎస్ రాజు రాజుపై వారాల వినోదు అనుచరులు హరీష్ రెడ్డి రమేషు సూరి దాడి చేశారు అంబేద్కర్ భవన్ వద్ద మూత్ర విసర్జన చేయవద్దని అన్నందుకులంజా కొడకా కులం పేరుతో దూషిస్తూ భవనం ముందే కాదు నీ ఇంటి ముందు మూత్ర పోస్తా ఏం చేసుకుంటారు మాదిగ లంజా కొడుకుల్లారా దుర్భాషలాడుతూ ఇంటి పై కుటుంబ సభ్యులపై దాడి చేశారు హాస్పిటల్కు వెళితే హాస్పిటల్లో కూడా దాడి చేశారు దాడి చేసిన వారాల వినోదు అనుచరులపై చర్య ప్ ప్రోత్సహించినవినోద్ పై చర్యతీసుకోవాలని ఎస్ హెచ్ ఓ సూరారం పోలీస్ స్టేషన్ సుధీర్ కృష్ణకు విన్నవించారు ఈ సందర్భంగా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బూదాల అమర్ బాబు అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన జాతీయ అధ్యక్షులు డిఆర్ జేమ్స్ అఖిలభారత రాష్ట్రీయ దళిత అఖిలభారత రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ ఎంతటి వాడైనా దళితులపై దాడి చేస్తే ప్రతిఘటన దాడీలను చేస్తామని హెచ్చరించారు ,దళితుల జోలికి వస్తే ఖబర్దార్ అన్నారు మేడ్చల్ పోలీస్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ సింహెచ్ శంకర్ మేడ్చల్ డివిజన్ , ఎస్ హెచ్ ఓ సుధీర్ కృష్ణ స్పందించి స్థల ప్రదర్శన చేసి రాజు పై గాడిని విచారించారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూల మాల వేసి దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని దళిత సంఘాలకు హామీ ఇచ్చారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో దళితులకు న్యాయం చేయాలని అన్నారు చట్టరీత్యా ప్రకారం చర్య తీసుకుంటానని అన్నారు తెలంగాణ ప్రభుత్వంలో రైతులకు కంపల్సరీ చేస్తామని అన్నారు

కార్యక్రమంలో సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సంగం బూదాల ఆనంద్ బాబు ఐక్యవేద నాయకులు కమిటీ ప్రేమ్ కుమార్ బూరుగు రవి నరసింహా జెసి సాంబయ్య ప్రకాష్ అశోక్ మైనారిటీ నాయకులు ఇస్మాయిల్ తదితరులు పాల్గొని ఘనంగా అంబేద్కర్ డి ఆర్ జగ్జీవన్ రావ్ మేడ్చల్ ఏసీబీ శంకర్ రెడ్డి రాజ్యాంగాన్ని చట్టాన్ని చట్టాన్ని కాపాడుతానని చట్టపరచర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు

## గున్నమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసిన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



**బషీరాబాద్ ఆగష్టు 14 ప్రజా జ్యోతి** బషీరాబాద మార్కెట్ కమిటీ చైర్మన్ జీవన్గి మాధవరెడ్డి వదిన గున్నమ్మ మరణించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి గురువారం రోజు వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకామాయి కాలనీలో శ్రీ సద్గురు సాయినాధ విగ్రహ ప్రతిష్టాపన

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ రవీందర్ రెడ్డి



**బాలానగర్, ఆగస్ట్ 14 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ ద్వారకామాయి కాలనీలో శ్రీ సద్గురు సాయినాధ మహారాజ్ స్వామీ వారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి స్థానిక బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి కాలనీ వాసులతో కలిసి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

### శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్





**శేరిలింగంపల్లి,ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న చ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లో భాగంగా కూకట్ పల్లి బీజేపీ రాష్ట్ర నాయకులు మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో హైదర్ నగర్ డివిజన్ జేఎన్టీయూ సర్కిల్ వద్ద నుండి కూకట్ పల్లి బీజేపీ కార్యాలయం వరకు నిర్వహించిన హర్ ఘర్ తిరంగా యాత్ర ర్యాలీలో వడ్డేపల్లి రాజేశ్వర రావు ఇతర బీజేపీ నాయకులతో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట ప్రకారం పూర్తిస్థాయి నష్టపరిహారం అందివ్వాలి



**కొడంగల్ ఆగష్టు 14 ప్రజా జ్యోతి న్యూస్** మెడికల్, వెటర్నరీ కళాశాలల కోసం తీసుకున్న భూమి పరిహారం ఇచ్చిన తర్వాతే భూమి పూజ చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్ అన్నారు, కోడంగల్ లోని ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 16వ తేదీన మెడికల్, వెటర్నరీ కళాశాల భూమి పూజకు వస్తున్నట్లు చెపుతున్నారని పరిహారం ఇచ్చిన తర్వాతనే భూమి పూజ చేయాలన్నారు, ఎకరాకు పది లక్షల రూపాయలతో పాటు 125 చదరపు గజాల ఇంటి స్థలం, ఇంటికో ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని చెప్పి ఇవి ఏమీ అమలు చేయకుండా భూమి పూజ చేసి పనులు ప్రారంభిస్తామంటే భూములు కోల్పోయిన రైతుల పరిస్థితి ఏమిటి అన్నారు, రికార్డులో లేని కొంతమందికి దాదాపుగా కోటి రూపాయల వరకు ఈ వ్యవహారంలో అవినీతి జరిగిందని ఆరోపించారు, పూర్తిస్థాయి ఎంక్వయిరీ చేసి అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు చేపట్టాలన్నారు,

ఇతర ప్రాంతాలలో ప్రభుత్వం భూములు తీసుకుంటే పరిహారం పెంచి ఇస్తున్నారు, జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఈ భూములకు 10 లక్షల రూపాయలు ఇస్తూ అది కూడా ఇప్పటికీ ఇవ్వలేదన్నారు,

పరిహారం ఇవ్వకపోతే మా బతుకులకు భరోసా లేకుండా పోతుందన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి పరిహారం ఇప్పించే విధంగా చూడాలన్నారు.

## విజయవాడలో ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ కనకదుర్గ దేవి పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 14(ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ శ్రీ కనకదుర్గ దేవి దేవాలయాన్ని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ వేద పండితుల ఆశీర్వచనల మధ్య అమ్మవారి ఆశీస్సులు పొందా రు.శ్రీ శ్రీ కనకదుర్గ దేవి దేవస్థానం ఈవో మాజీ ఎమ్మెల్యే చిరు జ్ఞాపకాన్ని అందజేశారు..ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్ , టిపిసిసి సభ్యులు సీతారాం ప్రవీణ్ ,మల్లేశ్ గౌడ్, బుచ్చిరెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు..

## ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఇన్చార్జ్ హజ్రత్ ముల్లాను మర్యాదపూర్వక కలిసిన గొల్ల జాన్



కూకట్ పల్లి, ఆగస్ట్ 14 (ప్రజా జ్యోతి) : తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ నాయకులు నూతనంగా నియమితులైన రాష్ట్ర ఇన్‌చార్జ్ అహ్రాజ్ ముల్లాను తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యు ఐ నాయకుడు గుల్లజాన్ ఆధ్వర్యంలో గురువారం గాంధీ భవన్‌లో సాదరంగా స్వాగతించారు. అనంతరం గొల్ల జాన్ రాష్ట్రంలో ఎన్ ఎస్ యు ఐ ప్రస్తుత పరిస్థితిని ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ గత దశాబ్దంలో సవాలుతో కూడిన సమయాల్లో కూడా సంస్థకు సేవలందించిన మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో అంకితభావంతో పనిచేసే కార్మికులకు గుర్తింపు ఇవ్వాలని కోరారు. ఎన్ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి జీ నాయకత్వంలో తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ కమిటీలను త్వరగా పూర్తి చేయాలని ఆయన కోరారు

## భావితరాల్లో దేశభక్తిని పెంపొందించేందుకే హర్ ఘర్ తిరంగ్ యాత్ర

**మాధవరం కాంతారావు**



కూకట్ పల్లి, ఆగస్ట్ 14 (ప్రజా జ్యోతి) : 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్‌పల్లి జేఎన్టీయూ సిగ్నల్ నుండి కూకట్ పల్లి హుడా ట్రక్ పార్క్ వరకు స్వచ్ఛభారత్ అభియాన్ అధ్యక్షుడు మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో మార్చ్ ఫర్ ది నేషన్ పేరిట హర్ ఘర్ తిరంగ యాత్ర ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చంద్రరావు పాల్గొన్నారు. పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు, ఎన్ సీ సీ క్యాడెట్స్ 1000 మీటర్ల జాతీయ జెండాని పట్టుకొని భారత్ మాతాకీ జై అంటూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మాట్లాడుతూ భారత ప్రధాని మోడీ పిలుపుమేరకు గత కొన్ని సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా కుల మతాలకు, ప్రాంతాలకు, అతీతంగా తిరంగా యాత్ర నిర్వహిస్తున్నారని ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువకుల్లో, విద్యార్థులలో దేశభక్తి పెంపొంది భావితరాలకు దేశభక్తి కలుగుతుంది అని తెలిపారు.

## ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా

# జాగ్రత్తలు చేపట్టాలి

**వాగులు, కాలువలు దాటేందుకు ప్రయత్నించొద్దు**

**లోతట్టు ప్రాంత ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ కు సమాధానం ఇవ్వాలి**

**తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్**



తాండూర్ ఆగస్టు 14 ప్రజా జ్యోతి:- తాండూర్ డివిజన్ పరిధిలోని అన్ని శాఖల అధికారులు ప్రభుత్వంగా ఉండాలని తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో రానున్న మూడు రోజుల్లో జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ ఇప్పటికే రెడ్ అలెర్ట్ ప్రకటించినందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దీంతో అధికారులందరూ కూడ తప్పనిసరి హెడ్ క్వార్టర్ లో ఉండాలని ఎలాంటి సెలవులు తీసుకోవడానికి వీలు లేదని ఆదేశాలు జారిచేశారు. ప్రభుత్వం రెడ్ అలెర్ట్ ప్రకటించినందున తాండూర్ డివిజన్ పరిధిలోని ప్రజలు ఎవ్వరు కూడా అత్యవసర మైతే తప్ప బయటికి రాకూడదని సూచించారు. అలాగే పశువులకు, ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా ప్రజలకు రైతులకు సూచనలు చేస్తూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తాండూర్ డివిజన్ లో ఆయా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు ప్రత్యేక బృందాలను అలర్ట్ గా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఫీల్డ్ ఆఫీసర్లు, సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని, తప్పనిసరిగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకుని 24/7 అందుబాటులో ఉండేలా చూసుకోవాలనన్నారు. విద్యుత్, రెవెన్యూ, పోలీసు, ఆర్అండ్ బీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్ శాఖలను సమన్వయం చేసుకుని ప్రమాదకరంగా ఉండే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం (మనుషులు/ జంతువులు)లకు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరి పైన ఉందని సబ్ కలెక్టర్ సూచించారు. పశువులకు వ్యాధులు రాకుండా వెటర్నరీ సిబంది అందు బాటులో ఉండి సరిపడా మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. పాఠశాలలు, వసతి గృహాలు శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి ఖాళీ చేయించాలని, పురాతన భవనాల్లోని సాధారణ పౌరులను కూడా సురక్షిత భవనాలకు తరలించాలన్నారు. పెద్ద ఎత్తున వర్షం పడినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, భారీ వర్షాలపై మున్సిపాలిటీల్లో, మండలాల్లో ప్రజలకు తగిన సమాచారం ఇచ్చి విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. అవసరమైన మేరకు ప్రజలకు సురక్షితమైన ప్రాంతాలకు తరలించి ఉండటం కోసం ఫంక్షన్ హాల్స్ సిద్ధంగా ఉంచాలని సబ్ కలెక్టర్ తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న చెరువులు, ప్రాజెక్టులను పరిశీలించి లీకేజీలు ఉంటేగుర్తించి వెంటనే పరిష్కరించాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా విద్యుత్ శాఖ అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. వర్షాల నేపథ్యంలో రైతులకు కావలసిన యూరియా కొరత లేకుండా చూడాలని, ముందస్తుగా నిల్వ చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆయన సూచించారు. రోడ్లపై విరిగిన చెట్లను ఎప్పటి కప్పుడు తొలగించెందుకు చర్యలు తీసుకోవాలన్నారు .అంగన్వాడి , స్కూల్స్ , రెసిడెన్షియల్ లలో విద్యార్థులకు ఎలాంటి సమస్య రాకుండా చూడాలన్నారు. జల ప్రవాహంతో ఇబ్బందులకు గురైతే అందుబాటులో గజ ఈతగాళ్ళు, ఫిషర్ మెన్స్ ను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

తాండూర్ డివిజన్ లోని ఆరోగ్య ఉప కేంద్రాలలో కావాల్సినన్ని యాంటి స్నేక్ వినాన్ (ఎవిఎస్ వి) మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

ప్రతి సెంటర్ లో ఎ ఎన్ ఎం ద్వార ఇంజక్షన్ తీసుకోవచ్చని సబ్ కలెక్టర్ తెలిపారు.వరదలతో ప్రమాదాలు సంభవిస్తే అత్యవసర పరిస్థితుల్లో సబ్ కలెక్టర్ కార్యాలయములో 24 గంటల పాటు పనిచేసే విధంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 9110768664,కు సమాచారం అందించాలని తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయం ద్వారా వివరించారు.

## ఖాజాగూడలో ఓక్ రిడ్జ్ పాఠశాలకు జీహెచ్ఎంసీ షోకాజ్ నోటీసు

**రోడ్డుపై అక్రమ వాహన నిలుపుదలతో కిలోమీటర్ పొడవున ట్రాఫిక్ జామ్**

**మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశం**



శేరిలింగంపల్లి,ఆగస్టు14 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని ఖాజాగూడలో ఉన్న ఓక్ రిడ్జ్ అంతర్జాతీయ పాఠశాల నిర్వహణపై గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) షోకాజ్ నోటీసు జారీ చేసింది. పాఠశాల వాహనాలను ప్రభుత్వ రోడ్డుపై అక్రమంగా నిలిపివేయడం వల్ల సుమారు 500 మీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడి, ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగించినట్లు అధికారులు గుర్తించారు. జీహెచ్ఎంసీ చట్టం 1955 సెక్షన్ 405, టీజీ-బీపాస్ చట్టం 2020 నిబంధనలకు ఇది విరుద్ధమని స్పష్టంచేసిన జీహెచ్ఎంసీ, దీనిని ప్రభుత్వ భూమిపై అనధికార ఆక్రమణగా పరిగణించింది. వెంటనే వాహనాలను తొలగించి, ఇకపై రోడ్డుపై వాహన నిలుపుదల చేయరాదని ఆదేశాలు జారీ చేసింది. మూడు రోజుల్లో వివరణ సమర్పించకపోతే వాహనాలను ఈడ్చివెళ్లి స్వాధీనం చేసుకోవడం, జరిమానాలు విధించడం, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించింది. ప్రజా ప్రయోజనం దృష్ట్యా, ప్రభుత్వ ఆస్తుల రక్షణ కోసం ఈ చర్య చేపట్టినట్లు సర్కిల్-20 ఉప కమిషనర్ తెలిపారు

# వరద ప్రభావాన్ని అంచనా వేసే దిశగా అధికారులు

**కనరాని ప్రజాప్రతినిధులు**

**ప్రజలకు దగ్గరవుతున్న అధికారులు**

**విందు వినోదాలలో బిజీ బిజీగా నాయకులు**

**ప్రజలకు భరోసా కల్పించాల్సిన నాయకుల జాడేది అంటూ విమర్శలు!**





**తాండూరు ఆగస్టు 14(ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లాను రెడ్ అలర్ట్ గా ప్రకటించడంతో జిల్లా అధికారులు పల్లెబాట పట్టారు. భారీ వర్షాలు కురుస్తుండటంతో అధికార యంత్రం అంచన వేసే దిశగా గ్రామాలు వాగులు, వంతెనల నువ్వు పరిశీలించేందుకు జిల్లా యంత్రాంగం సైతం క్షేత్రస్థాయిలో పరిశీలించే పనిలో బిజీబిజీగా ఉంటే తాండూరు రాజకీయ నాయకులు మాత్రం విందు వినోదాలు శుభకార్యాలలో బిజీ బిజీగా గడిపినట్లు కనిపిస్తుంది. తాండూరు సబ్ డివిజన్ వ్యాప్తంగా వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో ప్రజలకు ఎవరికీ కూడా ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉండాల్సిన రాజకీయ నాయకులు విందు, వినోదలు, వేడుకలలో పాల్గొనడం తో ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి. గత మూడు రోజుల పాటు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న ప్రజలు రైతులకు కనీస సౌకర్యాలు కల్పించడం సలహాలు సూచనలు ఇవ్వడానికి కూడా ముందుకు రాకపోవడంతో ఎలా వర్ణించాలో కూడా తెలియని పరిస్థితి నెలకొందని చర్చించుకుంటున్నారు. ఇప్పటికే వాతావరణ శాఖ వికారాబాద్ జిల్లాను రెడ్ అలర్ట్ గా ప్రకటించింది. ఎన్నడు లేని విధంగా కురుస్తున్న వర్షాలతో వాగులు ఉప్పొంగి పొర్లుతున్నాయి. తాండూర్ మండలం వీర్శెట్టిపల్లి, బొంకూర్, తదితర గ్రామంలో అర్ధరాత్రి నుండి జలదిగ్బంధంలో చిక్కుకుంది. తాండూర్ మండలం బెల్కటూరు, ఐనెల్లి, అల్లాపూర్, సంగెమ్ కలాన్,యాలాల మండలం విశ్వనాథ్ పూర్ బ్రిడ్జిపై నుంచి వరద నీళ్ళు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.అలాగే తాండూరు కాగ్నా నది ఉగ్రరూపం దాల్చి ప్రవహిస్తుంది. తాండూరు ప్రాంతంలో ఉన్న పలు ప్రాంతాల్లో ని వాగులు, వంకలు ఉప్పొంగుతున్నాయి. దీంతో పంట పొలాల్లోకి వరద నీరు చేరి అన్ని రకాల పంటలు నీట మునిగి పోయ్యాయి. కాగ్నా నది పొంగిపొర్లిన కారణంగా తాండూర్, మహబూబ్ నగర్,జహీరాబాద్, తాండూరు, కర్ణాటక తదితర ప్రాంతాలకు వెళ్లే రహదారులన్నీ కొన్ని గంటల పాటు స్తంభించిపోయాయి. తాండూరు వ్యాప్తంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణ రెడ్డి, డిసిపి బాలకృష్ణ రెడ్డి తో కలిసి తాండూరు సబ్ డివిజన్ పరిధిలో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నట్టు ప్రకటించిన వాతావరణ శాఖ సూచనల మేరకు తాండూర్, యాలాల, పెద్దేముల్ తదితర ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. యాలాల మండలం కోకట్ సమీపంలో గల కాగ్నా నది వంతెన పెద్దేముల్ మండలం ఇందూర్ ప్రాంతాన్ని కలెక్టర్,అధికారులతో కలిసి పరిశీలించారు.అన్ని శాఖల అధికారులు కూడ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తో పాటు తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, తాండూర్ డీస్పీ బాలకృష్ణ రెడ్డి, రెవెన్యూ, పోలీస్ లు పలు శాఖల అధికారులు ఎప్పటికప్పుడు అరా తీసే పనిలో చెప్పినలో నిమగ్నమయ్యారు. కానీ ప్రజా ప్రతినిధులు మాత్రం విందు, వినోదల్లో పాల్గొని గ్రామ వైపు చూడలేకపోయారని విమర్శలు ఉన్నాయి. ప్రజలు, వాహనదారులు,ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కానీ వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు మాత్రం విందు, వినోదాల కార్యక్రమంలో బిజీ బిజీగా

# అత్యవసర వైద్యం కోసం 2లక్షల ఎల్వోసీ మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేత

**కొందుర్గు మండల కేంద్రంలో లబ్దిదారులకు అందచేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**పాల్గొన్న స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు**



**నందిగామ, ఆగస్ట్ 14(ప్రజాజ్యోతి):** చౌదరిగూడ మండలం పెద్ద ఎలికిచర్ల గ్రామానికి చెందిన అజాహార్ అనారోగ్యంతో బాధపడుతూ ఎమ్మెల్సి నవీన్ రెడ్డిని ఆర్థిక సహాయం కోరగా,వారు వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధికి అప్లై చేయగా,వారి సిఫారసు ద్వారా వారికి మెరుగైన చికిత్స కోసం నిమ్మిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వచ్చిన రూ.200,000/-విలువ గల ఎల్ఓసిని మరియు కొందుర్గు కు చెందిన కే మంజులకు, శ్రీరంగపూర్ గ్రామానికి చెందిన పి సత్యనారాయణలకు ద్వారా చెక్కులను కొందుర్గు, చౌదరిగూడ స్థానిక నాయకుల ఆధ్వర్యంలో లబ్దిదారులకు అందచేశారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కొందుర్గు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీదర్ రెడ్డి,కొందుర్గు మాజి వైస్ ఎంపిపి రాజెశ్ పటెల్,కొందుర్గ్ జడ్పీటిసీ తనయుండు రామకృష్ణ, వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గారు,మహాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి మాజి డైరెక్టరు జగదీశ్వర్ గౌడ్,మాజి సర్పంచులు రెడ్డి నర్సింలు,గొపాల్ నాయక్,గౌస్ మాజి ఎంపిటీసీ మానయ్య, నాయకులు దర్గా రంచెంద్రయ్య ,తంగెళ్లపల్లి డిప్యూటి సర్పంచులు నర్సింలు గౌడ్ ,కృష్ణయ్య ,సత్యం, ప్రవీణ్ ,కబీరు కృష్ణ నగేశ్, చౌడాపురం ప్రభాకర్, దొరేటి రాజు, చందు, చంద్ర శేకర్,శంకర్, కోట కృష్ణ, లింగం,సంతోష్ నాయక్, హన్మంత్,సత్యం,శ్రీకంత్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జిపిఎం స్వామి



**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగస్టు 14 (ప్రజాజ్యోతి)** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆహర్నిశలు కృషిచేసిన నాయకుడు జిపిఎం స్వామి అని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ పేర్కొన్నారు.స్వామి 42వ వర్ధంతి పురస్కరించుకుని బోయినపల్లి1వ వార్డు చిన్నతోకట్ట సంజీవయ్య నగర్ లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతు సంజీవయ్య నగర్ బస్తీ ఆయన వల్లే ఏర్పడిందని,బస్తీ ప్రజల కోసం అహర్నిశలు శ్రమించే వారని,బస్తీ వాసులు ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముప్పిడి మధుకర్,డిఎం అశోక్ కుమార్,యాదవ రావు,హరికృష్ణ,అచ్చయ్య, రవీందర్ ,వెంకటేష్,వరప్రసాద్,సాయిబాబా యాదవ్,బండి శ్రీనివాస్,కరణ్ సింగ్,టెంట్ రాజు,యాదగిరి బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# హర్ గర్ తిరంగా పురస్కరించుకొని జాతీయ జెండాల పంపిణి.





**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగస్టు 14(ప్రజా జ్యోతి)** బిజెపి అధిష్టానం పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా పురస్కరించుకొని భాగంగా మహనీయుల విగ్రహాలను శుభ్రపరచి ,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే కార్యక్రమం నిర్వహించినట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బానుక మల్లికార్జున్ తెలిపారు. ఈ సందర్బంగా బిజెపి 6వ వార్డు అధ్యక్షులు కార్యకర్తలతో కలిసి మహాత్మనగర్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి బస్తీ వాసులకు జాతీయ జెండాలను పంపిణీ చేసారు.జాతీయ జెండా ఆవిష్కరణ దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్కరు భారతదేశ ఆత్మ గౌరవాన్ని నిలబెట్టడానికి ప్రతి ఒక ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తి చాటుకోవాలని పిలిపించారు.ఈ కార్యక్రమంలో ఆద్యక్షుడు ప్రతిక్ జైన్,బాణాల శ్రీనివాస్ రెడ్డి,రవీందర్ రెడ్డి,అజయ్ గౌడ్,అభిలాష్,స్వరూప, భారతి ,నరేంధర్,బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్**



**రాజేంద్రనగర్, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)** అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్లో శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో నాలుగు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగా ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ పద్మావతి పాప యాదవ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి నాలుగవ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండే విధంగా అమ్మవారి దీవెనలు ఉండాలని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, సబ్బ మాలిక్, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## హిమాయత్ సాగర్ రిజర్వాయర్ 10 గేట్లు ఎత్తిన

# జలమండలి అధికారులు

**హిమాయత్ సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 2.970 టీఎంసీలు, ప్రస్తుత నీటిమట్టం 2874 టీఎంసీలు**

**క్రమంగా పెరుగుతున్న వరద నీరు**

**హిమాయత్ సాగర్ రిజర్వాయర్ 10 గేట్లు 4 అడుగుల మేర ఎత్తి నీరు విడుదల చేసిన జలమండలి అధికారులు**

**ఇన్ఫ్లో 13,000 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 13,400 క్యూసెక్కులు**

**అధికారులు, ముంపు ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి- జలమండలి అధికారులు**





**రాజేంద్రనగర్, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)** కొన్ని రోజులుగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో జంట జలాశయాలైన హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ కు వరద నీరు వస్తోంది. దీంతో గురువారం హిమాయత్ సాగర్ రిజర్వాయర్ 10 గేట్లను జలమండలి అధికారులు ఎత్తారు. రిజర్వాయర్ 10 గేట్లను నాలుగు ఫీటు మేర ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం హిమాయత్ సాగర్ కు 13,000 క్యూసెక్కుల ఇన్ ఫ్లో రాగా.. 13,400 క్యూసెక్కుల అవుట్ ఫ్లో ఉంది. మరోవైపు ఉస్మాన్ సాగర్ (గండిపేట్) రిజర్వాయర్ కు 2800 క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. రిజర్వాయర్ మొత్తం సామర్థ్యం 3.9 టీఎంసీలు కాగా ప్రస్తుతం 2.911 టీఎంసీలు. పూర్తి స్థాయి నీటి మట్టం 1790 అడుగులు కాగా.. ప్రస్తుతం 1782.05 అడుగులు ఉంది.

జలాశయాల గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసినందున ఎండీ అశోక్ రెడ్డి సంబంధిత జలమండలి అధికారులతో పాటు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిపాలనా యంత్రాంగాలు, హైడ్రా, జీహెచ్ఎంసీ, పోలీసు అధికారులతో సమన్వయంతో వ్యవహరించాలని ఆదేశించారు. హిమాయత్ సాగర్ జలాశయం నుండి విడుదల చేసిన వరదంతా ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్ పై చేరడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. అప్రమత్తమైన పోలీసులు ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్డు ఇరువైపులా పోలీసులు బార్కెట్లు ఏర్పాటు చేసి రాకపోకలను నిషేధించారు. మూసి పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.

## శ్రీనివాస ఎంటర్ ప్రైజెస్ పెయింట్ వరల్డ్ ప్రారంభోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)** విజయ వాడ జాతీయ రహదారి హయత్ నగర్ లో గురువారం శ్రీనివాసా ఎంటర్ప్రైజెస్ బిర్లా ఓపస్ పెయింట్స్ వరల్డ్ ను స్థానిక శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ కళ్లెం.నవజీవన్ రెడ్డి, నిర్వాహకులు ఎన్. మధుసూదన్ గౌడ్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హయత్ నగర్ పరిసర ప్రాంతాల కస్టమర్ల కోసం ఇక్కడ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం నిర్వాహకులు ఎన్ మధుసూదన్ గౌడ్ మాట్లాడుతూ శ్రీనివాస ఎంటర్ప్రైజెస్ బిర్లా ఊపస్ పెయింట్స్ వరల్డ్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఆదిత్య బిర్లా కంపెనీ అన్ని రకాల ఉత్పత్తులను అందజేస్తూ కస్టమర్ల ఆదర అభిమానాలు చూరగొంటు ఒదన్నారు. బిర్లా ఊపస్ పెయింట్స్ మార్కెట్లో అడుగుపెట్టి సంవత్సర కాలంలో నాణ్యమైన ఉత్పత్తులను అందజేస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ పెయింటర్ యూనియన్ అధ్యక్షుడు సుక్క వెంకటేష్, సంయుక్త కార్యదర్శి చాగంటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల నూతన భవనం త్వరగా పూర్తి చేయాలి

**బీజేపీ కార్పొరేషన్ అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి**

**సుల్తాన్పూర్లో అక్రమ మదర్సాలపై చర్యలు తీసుకోవాలి**




**మహేశ్వరం, ఆగస్టు 14,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బడంపేట్ గ్రామ ప్రభుత్వ పాఠశాలను తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సెంబర్ చారకొండ వెంకటేష్ సందర్శించారు. ఈ సందర్భంగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి పాఠశాల నూతన భవన నిర్మాణం చాలా కాలంగా మధ్యలో ఆగిపోయి ఉందని, విద్యార్థుల సౌకర్యార్థం దాన్ని తక్షణమే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే బాలాపూర్ మండలంలోని సుల్తాన్పూర్ గ్రామంలో అక్రమంగా నడుస్తున్న మదర్సాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ, వాటిని వెంటనే వెంబడి తొలగించడమే కాక, అక్రమంగా నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన వినతిపత్రం ద్వారా ఎడ్యుకేషన్ కమిషన్ సెంబర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో సైదులు,ప్రవీణ్ గౌడ్ స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## పార్కు చేసిన బైక్ ని 3 నిమిషాల్లోనే చోరీ చేసిన దొంగ

**పట్టా పగలే అందరూ చూస్తుండగా**

**రిపోర్టర్ బైక్ దొంగతనం**

**పోయిన నా బైకు ని పోలీసులు వెతికి పెట్టాలని విజ్ఞప్తి చేసిన**

**మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ రిపోర్టర్ ముత్తయ్య**





**మహేశ్వరం, ఆగస్టు 14,(ప్రజా జ్యోతి)** బాలాపూర్ చౌరస్తా ఓ కాలేజీ వద్ద పార్కు చేసిన బైక్ ని 3 నిమిషాల్లోనే దొంగలు దొంగలించారు. నా పేరు ముత్తయ్య ముదిరాజ్ మహేశ్వరం నియోజకవర్గ రిపోర్టర్ గా పనిచేస్తున్నాను. ప్రతిరోజు లాగానే నేను బుధవారం ఉదయం 8.20 కి టి ఎస్ 07 జి ఏ 7056 హీరో ప్లస్ ద్విచక్ర వాహనం పైన మా పెద్ద బాబును బాలాపూర్ చౌరస్తాలో ఉన్న వాగ్దేవి జూనియర్ కాలేజీలో డ్రాప్ చేశాను. నాకు ఊరికి వెళ్లే పని ఉంటే సాయంత్రం వద్దామని కాలేజీ బైక్ పార్కింగ్ స్థలంలో పార్క్ చేసి ఆర్టీసీ బస్సులో మా ఊరికి వెళ్లాను. సాయంత్రం 6 గంటలకు వచ్చి చూడగా బైక్ కనిపించలేదు. చోరికి గురైందని గమనించి కాలేజీ యాజమాన్యానికి విషయం చెప్పడం జరిగింది. వారు సీసీటీవీ ఫుటేజ్ లో చూడగా ముసుగు వేసుకున్నా గుర్తు తెలియని దొంగ 2.17 కి వచ్చి 2.20 కి బైక్ ని ఎత్తుకెళ్లినట్లు కనిపించింది. చోరీ చేసిన బైకుతో దర్జాగా కాలేజీ ముందు నుంచే బాలాపూర్ వైపు వెళ్ళాడు వెంటనే పోలీసులు తనిఖీ చేసి నా బైక్ ని రికవరీ చేయాలని పోలీసులను ముత్తయ్య కోరారు.

# మూసి పరివాహక ప్రాంతంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకటరెడ్డి**

**ముంపు బాధితుల కొరకు బండ్లగూడలో 2 పునరావస కేంద్రాలు ఏర్పాటు చేశాం**

**బండ్లగూడ మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర**

**మూసి పరివాహక ప్రాంతంలో పర్యటించిన ఆర్డీవో వెంకటరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర, తహసిల్దార్ రాములు**

**హైదర్ ఎంక్లేవ్ కాలనీ నుండి 8 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు**







**రాజేంద్రనగర్, ఆగష్టు 14 (ప్రజా జ్యోతి)** మూసి పరివాహక ప్రాంతంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకటరెడ్డి పేర్కొన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం బండ్లగూడ జాగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూసి పరివాహక ప్రాంతంలో పర్యటించి, హైదర్ ఎంక్లేవ్ కాలనీలో ముంపు ప్రాంతంలో ఉన్న 8 కుటుంబాలను రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి బండ్లగూడ మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర, రాజేంద్రనగర్ తహసిల్దార్ బొమ్మ రాములు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వరద నీరు పెరిగే అవకాశం ఉన్నందున మూసి పరివాహక ప్రాంతంలోని ప్రజలందరూ సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. ముంపు ప్రాంత ప్రజల కొరకు బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 2 పునరావస కేంద్రాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. అధికారులు తెలిపిన సూచనలు ప్రజలందరూ పాటించాలన్నారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ మూసి లో వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున బొంబు ప్రాంతంలో ఉన్న ప్రజలందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. పై అధికారుల ఆదేశాలతో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బండ్లగూడ, హైదర్ షాకోట్, లలో రెండు పునరావాస కేంద్రాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉండే వారికి భోజన వసతి తోపాటు అన్ని వస్తువులు కల్పిస్తామన్నారు. మోపు ప్రాంతంలో ఉన్న ప్రజలు ఎవరైనా పునరాస కేంద్రాల్లో ఉండడానికి ఆసక్తి లేకపోతే బంధువుల ఇంటికి లేకుంటే ఎవరైనా తెలిసిన వారి ఇంటికి వెళతానంటే కూడా అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటికే హిమాయత్ నగర్ నుండి 10 గేట్లను నాలుగు ఫీట్ల మేర ఎత్తి 3400 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరిగిందని అధికారులు తెలపడం జరిగింది, దీన్ని దృష్టిలో ఉంచుకొని పరివాహక ప్రాంతంలో ముంపు ప్రాంతంలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సిఐ క్యాస్ట్రో రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి రాకేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం పొంచి ఉన్న రావిరాల చెరువు


**భారీ వర్షాలకు రావిరాల చెరువు కట్ట కోత**

**వర్షానికి చెరువు కట్ట పై నుండి రోడ్డుపైకి కొట్టుకొచ్చిన మట్టి**

**ఇంత జరుగుతున్న పట్టించుకోని మున్సిపల్ అధికారులు సిబ్బంది**

**తక్షణమే చర్యలు చేపట్టాలని కోరుతున్న రావిరాల గ్రామస్తులు**





**మహేశ్వరం, ఆగస్టు 14,(ప్రజా కలం)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజక వర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంలో పెద్ద చెరువు కట్ట ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కోతకు ముగ్గురు అయింది. దీంతో పెను ప్రమాదం పడే అవకాశం ఉందని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. మరోసారి భారీ వర్షాలు కురిస్తే చెరువు కట్ట ప్రమాదం జరుగుతుందని గ్రామస్తులు భయపడుతున్నారు. ఇంత జరుగుతున్న మున్సిపల్ అధికారులు సిబ్బంది పట్టించుకోవడం లేదని గ్రామస్తుల గ్రామ వ్యక్తం చేస్తున్నారు. రావిరాల చెరువు సుందరీకరణ పనులు జరుగుతున్న తిరు పట్ల సర్వత్ర వ్యతిరేకత కలుగుతుంది కాంట్రాక్టర్ పనులు నిర్లక్ష్యంగా చేయడంతో పాటు వర్షం పడినప్పుడు నీరు ఈ విధంగా పోవాలో తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన చెరువు కట్ట కోతకు గురైందని గ్రామస్తులు ఆరోపించారు. తక్షణమే చెరువు కట్ట మరమ్మతులు చేపట్టి ప్రమాదం జరగకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పెద్ద మంగళారం జిల్లా పరిషత్ విద్యార్థులకు బూట్లు పంపిణీ

**పి ఎ సి ఎస్ మాజీ చెర్మన్ జగన్ మోహన్ రెడ్డి**




**మొయినాబాద్:ఆగష్టు 14 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్దమంగలారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలోని 300 మంది విద్యార్థులకు బూట్లు మరియు సాక్స్ బీ ఆర్ ఎస్ నాయకుడు, పి ఎ సి ఎస్ మాజీ చెర్మన్ పాటి జగన్ మోహన్ రెడ్డి పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కష్ట పడి చదువుకునే వారికీ మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. తల్లిదండ్రులు కష్ట పడి చదివిపిస్తున్నారు. ఉపాధ్యాయులు పాఠాలు చెప్పినప్పుడు అర్ధం కాకపోతే అడిగి తమ సందేహాలను అడిగి తెలుసుకోవాలి. సెల్ ఫోన్ జోలికి వెళ్లకుండా పుస్తకాలు చదవాలి. కార్యక్రమంలో రఘునాథ్, ఉపాధ్యాయులు మంజుల, చంద్ర కాంత్ ,హైమద్,కవిత,అనసూయ, కమలాదేవి,రవికుమార్, నీరజ,సత్యనారాయణ,అపర్ణ, నాయకులు పాటి జైపాల్ రెడ్డి, నాగరాజు, అమరేందర్ రెడ్డి,చంద్రారెడ్డి, త్రిమోర్తిరెడ్డి, పాండు, పద్మయ్య,,సుధాకర్ రెడ్డి, విటలయ్య ,సాగర్, తదితరులు పాల్గొన్నారు,

## పోలీస్ స్టేషన్‌లో పోలీసులతో కలిసి జాతీయ జెండా ఏర్పాటు చేయడం హరణీయం

**బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్**




**కూకట్ పల్లి, ఆగస్ట్ 14 (ప్రజా జ్యోతి) :** భారత దశ 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ కె పి హెచ్ బి పోలీస్ స్టేషన్ ముందు ఎస్సై శ్రీనివాస్ యాదవ్, ఇతర పోలీస్ సిబ్బంది, బీజేవైఎం నాయకులతో కలిసి జాతీయ జెండాను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఇంటి మీదనే కాకుండా ప్రతి కార్యాలయంలో జాతీయ జెండాను ఏర్పాటు చేసుకుని జాతి ఐక్యతను చాటాలని అన్నారు. స్వాతంత్రం కోసం పోరాటం చేసిన పోరాట వీరుల చరిత్రను, అలాగే బ్రిటిష్ బాని సత్వపు రోజుల నుండి స్వేచ్ఛ వాయువులు పీల్చుకునే రోజుల వరకు సాగిన స్వాతంత్ర సమర చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. అందుకే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హార్ ఘర్ తిరంగ్ కార్యక్రమాన్ని తీసుకొచ్చి ప్రతి ఒక్కరినీ జాతీయ నిర్మాణంలో భాగస్వామ్యులను చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామకృష్ణారెడ్డి, సందీప్, నాయకులు విశాల్, జయరాం, పవన్, రంజిత్, మహిళా కానిస్టేబుల్ సంగీత, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లు అక్రమాలకు పాల్పడితే

# కఠిన చర్యలు తీసుకుంటాం

**రైస్ మిల్లులపై సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ అధికారుల ప్రత్యేక తనిఖీలు**

**7 కోట్ల షాట్ ఫాల్ వచ్చినట్లు నిర్ధారించిన అధికారులు**

**సివిల్ సప్లై ఎన్ ఫోర్స్ మెంట్ అడిషనల్ ఎస్పి సూర్యనారాయణ**

**డిఎస్పి ఏ రమణారెడ్డి సీఐ అజయ్.**

**ఎస్ఐ కృష్ణ, డిప్యూటీ తహసిల్దార్ వై రామకృష్ణ**





**కలెక్టరేట్, మహేశ్వరం , ఆగస్టు 14, (ప్రజా జ్యోతి)** పాడి రైస్, రైస్ మిల్లర్లలో అక్రమాలకు పాల్పడితే ఏమాత్రం సహించేది లేదని సివిల్ సప్లై ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు హెచ్చరించారు. గత కొన్ని రోజులుగా రంగారెడ్డి జిల్లాలోని పలు ప్రాంతాల్లో రైస్ గోడౌన్స్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం రంగారెడ్డి జిల్లా అమన్ గల్ మండల పరిధిలో పోలేపల్లి గ్రామంలో శ్రీరామ రైస్ మిల్లులో సివిల్ సప్లై ఎన్ ఫోర్స్ మెంట్ అడిషనల్ ఎస్పి సూర్యనారాయణ, డిఎస్పిఏ రమణారెడ్డి, సీఐ అజయ్, ఎస్ఐ కృష్ణ, డిప్యూటీ తహసిల్దార్ వై రామకృష్ణ, టి ఏ జంగయ్య ల బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 2022-23 ఏడాది రభి సీజన్ కు సంబంధించిన ప్యాడీ రైస్ 33,47, 960 క్వింటాళ్లు అలాట్ (కేటాయింపు ) కాగా ప్రస్తుతం తనిఖీల్లో 19,80,130 షాట్ ఫాల్ వచ్చినట్లు (తేలినట్లు ) రంగారెడ్డి జిల్లా సివిల్ సప్లై ఇన్ఫోర్స్మెంట్ అడిషనల్ సూపరిండెంట్ సూర్య నారాయణ తెలిపారు. దీని విలువ రూ. 7,10,21 ,939 కోట్లు (ఏడు కోట్ల పది లక్షల ఇరవై ఒక్క వేయి తొమ్మిది వందల ముప్పై తొమ్మిది రూపాయలు ) అని తెలిపారు. అక్రమాలకు పాల్పడిన శ్రీరామ్ రైస్ మిల్ యజమానిపై చర్యలు తీసుకొనేందుకు స్థానిక పోలీసులకు సిఫారసు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా లక్ష్మీ వెంకట సాయి రైస్ మిల్లులో సైతం తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో రైస్ మిల్లులో ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఇప్పటికే ఇబ్రహీంపట్నం లోని రైస్ గోడౌన్ లో తనకే నిర్వహించగా అక్కడ కూడా షాట్ ఫాల్ వచ్చినట్లు తెలిపారు. అక్రమాలకు పాల్పడిన రైస్ మిల్లర్లపై చట్టపరిచిన చర్యలు తీసుకోవడంతో పాటు ఆయా రైస్ మిల్లులను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## పిజెటిఎయూలో బి.ఎస్సి అగ్రికల్చర్ డ్యూయల్ డిగ్రీ కోర్స్‌లో ప్రవేశాల కోసం ఈ నెల 18వ తేదీన కౌన్సిలింగ్

**రాజేంద్రనగర్, ఆగష్టు 14 (ప్రజా జ్యోతి)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు ఆస్ట్రేలియా కు చెందిన వెస్టన్ సిడ్నీ యూనివర్సిటీ లు సంయుక్తంగా అందిస్తున్న బి.ఎస్సి అగ్రికల్చర్ డ్యూయల్ డిగ్రీ కోర్స్ లో ప్రవేశాల కోసం ఈ నెల 18వ తేదీన కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు పిజెటిఎ యూ రిజిస్ట్రార్ డాక్టర్ సిహెచ్ విద్యాసాగర్ తెలిపారు. విశ్వవి ద్యాలయం విడుదల చేసిన నోటిఫికేషన్ కు అనుగుణంగా ఇదివరకే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ కౌన్సిలింగ్ కు హాజరు కావాలని ఆయన సూచి ంచారు. వెస్టన్ సిడ్నీ యూనివర్సిటీ మరియు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం లు అందిస్తున్న ఈ కోర్సులో ప్రవేశాలకు సంబంధించిన కౌన్సిలింగ్ రాజేంద్రనగర్ లోని నీటి సాంకేతిక పరిజ్ఞాన కేంద్రం, ఆడిటోరియంలో 18 వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నారు. అలాగే, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవి ద్యాలయం, కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవి ద్యాలయం మరియు పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయా ల పరిధిలోని వివిధ వ్యవ సాయ, అనుబంధ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈనెల 19 నుంచి 23వ తేదీ వరకు మొదటి దశ సంయుక్త కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ తెలియజేశారు. ఈ కౌన్సిలింగ్ ను రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో19 వ తేదీ నుంచి 23 వ తేదీ వరకూ ప్రతి రోజూ ఉదయం 9.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ తెలిపారు. ఈ కౌన్సిలింగ్ సంబంధించిన పూర్తి వివరాల కోసం విశ్వవిద్యాలయం వెబ్సైటు లో చూడవచ్చని రిజిస్ట్రార్ తెలిపారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి

**మైలార్దేవుపల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడు వినయ్ రెడ్డి**

**మైలార్దేవుపల్లి డివిజన్ కాటేదాన్ లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం**



**రాజేంద్రనగర్, ఆగష్టు 14 (ప్రజా జ్యోతి)** ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని మైలార్దేవుపల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి పిలుపు నిచ్చారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజ కవర్గం మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో కాటేదన్ లో నిర్వహించిన 15 ఆగస్టు వేడుకలలో భాగంగా నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమయ పార్టీ నాయకులతో కలిసి బస్తీ వాసులకు జాతీయ జెండా అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలలో జాతీయ భవన పెంపొందించే లక్ష్యం తోటి భావి భారత పౌరులకు ప్రతి ఇంటి మీద పంద్రాగస్టు రోజు జెండా ఎగరా యాలని అన్నారు. భావి భారత పౌరులు అయిన టువంటి చిన్నారులను ఎడ్యుకేట్ చేసే విధంగా యొక్క తిరంగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. యువతకు స్ఫూర్తి, ధైర్యం, త్యాగం, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా నిరసనలతో నిండిన ఆయన జీవితం యువతకు ప్రేరణ ఆయన ఉదాహరణతో వికసిద్భారత్ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆగస్టు 13 నుంచి 15 ఆగస్టు వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ను ఎగరవేయాలని దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలందరికీ పిలుపు నివ్వడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర నాయకులు అడికే రాజు, ఓబిసి అసెంబ్లీ కన్వీనర్ బొమ్మరాజు, డివిజన్ 1 అధ్యక్షుడు పాండు యాదవ్, నాయకులు నరసింహ,

శ్రీనివాస్ యాదవ్, ప్రభాకర్, గూదూరు అంజి, కొండల మహేష్, గుర్రం గణేష్, సాయి గుప్తా, రహమత్,

వేణు కుమార్, రవి, సురేష్ యాదవ్, వినయ్, చరణ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## వినాయక చవితి నవరాత్రులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**కె పి హెచ్ బి సీఐ ఎస్. రాజశేఖర్ రెడ్డి**



**కూకట్ పల్లి, ఆగస్ట్ 14 (ప్రజా జ్యోతి) :** వినాయక చవితి నవరాత్రులు సమీపి స్తున్న వేళ శాంతి భద్రతల పరిరక్షణకు కెపిహెచ్బి పోలీసులు సిద్ధమవుతున్నారు. కేపిహెచ్ బి సీఐ రాజశేఖర్ రెడ్డి భద్రతా ఏర్పాట్లపై గురు వారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా మండపాల సంఖ్య పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకుని, అన్ని కమిటీలను ముందుగానే అప్రమత్తం చేస్తూ సీఐ, స్వయంగా భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ నేపథ్యంలో కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ సీఐ ఎస్. రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన ముందస్తు వినాయక చవితి శాంతి సమావేశం వివిధ మండపాల నిర్వాహకులు, కమిటీ సభ్యులు, పోలీస్ అధికారులు తోకలసి నిర్వహించారు. ఈ సమావేశంలో, వినాయక చవితిఉత్సవాలను ప్రశాంతంగా, శాంతి యుత వాతావరణంలో జరుపుకోవాలని, నిర్వాహకులు, ప్రజలు పోలీసుల సూచ నలు పాటించాలని, ముఖ్యంగా మండ పాల నిర్వాహకులు పోలీసులతో సహక రించాలని సీఐ రాజశేఖర్ రెడ్డి కోరారు. ముఖ్యంగా మండపాల ఎత్తు, పొడవు, వెడల్పు, విగ్రహాల పూర్తి సైజును పోలీసులకు ముందుగానే తెలియజేయాలని సూచించారు. ఈ సమావే శంలో సీఐ ఎస్.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని మండపాల నిర్వాహకులు పోలీస్ నిబంధనలను తప్పని సరిగా పాటించా లని, పండుగ వేళ ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు తలెత్తకుండా చూడాలని స్పష్టం చేశారు. విద్యుత్ పనులను అనుభవజ్ఞులైన ఇంజినీర్లచే నిర్వహించాల్సిందిగా. షార్ట్ సర్క్యూట్ల నివారణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవా లని తెలిపారు. మండపల వద్ద నూనె దీపాలు వెలిగించినపుడు ఎలాంటి ప్రమాదం జరగకుండా.. అవసరమైన ఏర్పాట్లు ఉంచాలని సూచించారు. మండ పాల వద్ద ఎలాంటి పేలుడు పదార్థాలు, మత్తు పదార్థాలు, జూదం, డీజే సిస్టమ్లు వాడరాదని, తప్పనిసరిగా సీసీటీవి కెమె రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం ఎస్సైలు మాట్లాడుతూ ప్రజలకు, మండపాల నిర్వాహ కులకు కొన్ని సూచనలు చేశారు. ప్రజలు, మండపాల నిర్వాహకులు అందరూ కలిసి శాంతియు తంగా పండుగను జరుపు కోవాలని, మండపాల నిర్వాహకులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలన్నారు. పోలీసులు పేర్కొన్న సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. ఈ సమావేశంలో ఎస్ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.